జనం మెచ్చిన నేత
జగం మెచ్చిన అభివృద్ధి ప్రదాత
కారు.. సారు.. నూరు
ప్రత్యర్థుల గుండెల్లో బేజారు

తెలంగాణలో గులాబీ జెండాలు
సంక్షేమ సారథి కేసీఆర్‌కు దండాలు
తెలంగాణలో పచ్చని పంటలు
ప్రతిపక్షాల కండ్ల మంటలు

-కొండా లింగారావు

**91827 77222**

హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

## నాడు-నేడు

• చెరో దరి.. చేరే దారేదీ..!



గోదావరి నదికి ఆ ఒడ్డున ఈ ఒడ్డున చాలా ఊళ్లుంటాయి. సాధారణంగా ఈ ఊళ్ల ప్రజల మధ్య మంచి సంబంధాలే ఉంటాయి. నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపెల్లి- నిర్మల్ జిల్లా చిన్నబెల్లాల గ్రామాలూ అలాంటివే. నది ఎక్కువగా పారనప్పుడు గోదావరిలో నుంచే వీళ్ల ప్రయాణం సాఫీగా సాగేది. ప్రవాహం ఎక్కువయితే రాకపోకలు సాధ్యమయ్యేవి కావు. పక్క ఊరికి వెళ్లాలంటే, 79 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. తమ ఊళ్ల మధ్య వంతెన కట్టమని ప్రజలు దశాబ్దాలుగా పోరాటం చేసినా ఫలితం శూన్యమే అయ్యింది.

• ఈ దారి.. కలిపింది ఇద్దరినీ..!



కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలోనే బోర్నపెల్లి-చిన్నబెల్లాల మధ్య గోదావరి నదిపై వంతెనను నిర్మించాలని సంకల్పించారు. డబుల్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి రూ.70 కోట్లు మంజూరు చేశారు. 2015 మార్చిలో ప్రారంభమైన వంతెన పనులు మూడేండ్లలో పూర్తయ్యాయి. కిలోమీటర్ పొడవుండే ఈ వంతెన జగిత్యాల, నిర్మల్ జిల్లాల మధ్య దూరాన్ని ఏకంగా 79 కిలోమీటర్లు తగ్గించింది. దీంతో రెండు జిల్లాలూ వంతెన సాక్షిగా ఒక్కటయ్యాయి. రెండు ప్రాంతాల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# జగ్గారెడ్డి.. ఝూటా మాట

- సాధ్యం కాని హామీలలో స్పెషలిస్టు
- చింతా ప్రభాకర్ ప్రగతికి బాటలు
- బీఆర్ఎస్‌తోనే సంగారెడ్డి అభివృద్ధి




సంగారెడ్డి సవాల్

ప్రజలకు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడంలో సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి స్పెషలిస్టు. ఓట్లు డబ్బాలో పడేవరకు ఓటర్లను బుట్టలో పడేయడంలో ఆయన ప్రావీణ్యులు. తాను గెలిస్తే ప్రజలకు ప్రతినెలా డబ్బులు ఇస్తానని, ఈ డబ్బులు తీసుకునేందుకు వీధికో ఏటీఎంను ఏర్పాటు చేస్తానని గత ఎన్నికల్లో ఆయన హామీ ఇచ్చారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా సంగారెడ్డి ప్రజల అవసరాలు తీర్చలేదు.

> కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగారెడ్డి దశ తిరిగింది. 2014లో బీఆర్ఎస్ తరపున చింతా ప్రభాకర్ గెలిచిన తర్వాత నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి జరిగింది. ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తీసుకవచ్చి ప్రజల అవసరాలు తీరుస్తున్నారు.

సంగారెడ్డి నుంచి జగ్గారెడ్డి మూడుసార్లు గెలిచారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రులకు ఆయన సన్నిహితంగా ఉండేవారు. కానీ, సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి మాత్రం చిత్తశుద్ధితో కృషి చేయలేదు. 40 వేల మందికి ఇంటి స్థలాలు ఇస్తానని, తన డబ్బులు, ఎమ్మెల్యేగా వచ్చే వేతనం కలిపి వృద్ధులకు సొంతంగా రూ.500 పింఛన్ ఇస్తానని అమలు కాని హామీలు ఇవ్వడం తప్ప సంగారెడ్డి అభివృద్ధి, భవిష్యత్తు గురించి ఆయనకు పట్టలేదు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్నప్పటికీ సంగారెడ్డిపై నాటి కాంగ్రెస్ సర్కార్ వివక్ష చూపించింది.

### నెరవేరిన చిరకాల కలలు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంగారెడ్డి వడివడిగా అభివృద్ధి చెందుతున్నది. 2014లో ఇక్కడి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ విజయం సాధించారు. సంగారెడ్డి డెవలప్‌మెంట్‌కు కావాల్సిన ప్రత్యేక నిధులను ఆయన తీసుకువచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన వ్యక్తిగా సంగారెడ్డి పరిస్థితులపై అవగాహన ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ అభివృద్ధికి చొరవ తీసుకున్నారు. సుదీర్ఘకాలంగా ఇక్కడి ప్రజలు మెడికల్ కాలేజీ కావాలని కోరుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.510 కోట్లతో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసింది. ప్రజలకు మెరుగైన విద్య, వైద్యాన్ని చేరువ చేసింది. తాగునీటి సమస్య లేకుండా మార్చింది. సంగారెడ్డి, సదాశివపేట పట్టణాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టింది. మౌలిక వసతుల మెరుగుపరిచింది. సంగమేశ్వర బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా 50 గ్రామాల్లో దాదాపు 50 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నది. గెలిచినా, ఓడినా సంగారెడ్డి అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడంలో చింతా ప్రభాకర్ సక్సెస్ అయ్యారు. దీంతో ఇప్పుడు సంగారెడ్డి నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందింది.




### కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి

- సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి 450 పడకల సూపర్‌స్పెషాలిటీ దవాఖానగా అప్‌గ్రేడ్
- రూ.40 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటు
- రూ.25 కోట్ల పారామెడికల్ కాలేజీ మంజూరు
- రూ.10 కోట్లతో పాలిటెక్నిక్ కళాశాల భవనం
- రూ.25 కోట్లతో జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ భవనాల నిర్మాణం
- రూ.40 కోట్లతో రెండు మైనార్టీ కళాశాలలు
- రూ.78 కోట్లతో కంది-శంకర్‌పల్లి రహదారి నిర్మాణం
- రూ.7 కోట్లతో మంజీరా నదిపై చెక్‌డ్యాంల నిర్మాణం
- రూ.113 కోట్లతో మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ
- రూ.145 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీటి సరఫరా
- రూ.23 కోట్లతో కొత్త గోదాంల నిర్మాణం
- రూ.95 కోట్ల ప్రత్యేక నిధులతో సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధి
- సదాశిపేటలో కొత్తగా 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు
- రూ.19 కోట్లతో మల్కాపూర్ నుంచి మైతాబ్‌ఖాన్‌గూడ వరకు రహదారి నిర్మాణం
- సదాశివపేటలో హిందూ, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీలకు 5 ఎకరాల చొప్పున శ్మశానవాటికల స్థలం మంజూరు(విలువ సుమారు రూ.100 కోట్లకు పైనే)
- రూ.30 కోట్లతో 56 కిలోమీటర్ల మేర ఆర్‌అండ్‌బీ రహదారుల నిర్మాణం
- రూ.113 కోట్లతో పంచాయతీరాజ్ ద్వారా రహదారులు, భవనాల నిర్మాణం



కంది మండలం కాశీపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

దలీడర్..



గజ్జెకట్టి.. గళంవిప్పి.. జనం గుండెను తట్టి తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రరూతలూగించిన నేత రసమయి బాలకిషన్. ఆటాపాటలతో.. మాటల తూటాలు పేలుస్తూ ప్రజలను చైతన్యం చేశారు. సీమాంధ్ర పాలకుల దోపిడీని ఎండగట్టారు. రసమయి పాటలు ఉద్యమ నిప్పులను రాజేశాయి.

> లక్షలాది మందిని ఉద్యుక్తులను చేసి, తెలంగాణ ఉద్యమంలో మమేకం చేశాయి. ఎన్నో పాటలను ఏర్చి కూర్చి జనాన్ని కదిలించారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. గడపగడపకూ ప్రభుత్వ పథకాలను అందజేస్తూ మానకొండూరు మెచ్చిన బిడ్డగా పేరుతెచ్చుకున్నారు.

# ఉద్యమ పాట రసమయం

- 'తొలిపొద్దు' నుంచే జనంతో మమేకం..
- ఇంటింటికీ ప్రభుత్వ పథకాల అందజేత
- చీర సారెలు పెట్టి మహిళల ఆశీర్వాదం
- జనం గుండెల్లో సుస్థిర స్థానం

తెలంగాణ ఉద్యమ గళం. బాలకిషన్ ఉద్యమంలో రసమయిగా గుర్తింపును పొందారు. సాధారణ నిరుపేద దళిత కుటుంబం. ఎంఏ, బీఈడీ, పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేస్తూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. 2001 నుంచే సీఎం కేసీఆర్ అడుగులో అడుగేసి నడిచారు. పాటతో జనాలను కదిలించడం, తూటాల్లాంటి మాటలతో ప్రత్యర్థులను చిత్తు చేయడం ఆయన ప్రత్యేకత. ధూం ధాం కార్యక్రమానికి రూపకల్పన చేసి కాళ్లకు గజ్జెలు కట్టుకుని తెలంగాణ ఉద్యమంలో ఊరూరా తిరిగారు. తెలంగాణ ఉద్యమానికి పాటలు, మాటల ద్వారా ఊపిరులూదిన రసమయి కళాకారులను కూడగట్టి కేసీఆర్ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచారు. 2001 నుంచి తెలంగాణ ధూం ధాం ఫౌండేషన్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం 2014లో ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానం మానకొండూర్ నియోజకవర్గం నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2015లో తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్‌గా కేసీఆర్ నియమించారు. 2018లో మానకొండూర్ నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2021లో రెండోసారి సాంస్కృతిక సారథి చైర్మన్‌గా నియమితులయ్యారు.



మానవతకు నిదర్శనం..

**శంకరపట్నం** మండలం అంబాల్‌పూర్ మాజీ సర్పంచ్ గాజుల లక్ష్మీ మల్లయ్య తన కూతురు పెండ్లికి రావాలని ఎమ్మెల్యే బాలకిషన్‌ను ఆహ్వానించారు. వివాహానికి హాజరైన ఆయన అక్కడ జరిగే తంతును చూసి ఆశ్చర్యపోయారు. తనకు బైక్ కొనిస్తానని చెప్తేనే తాళి కడతానని పెండ్లి కొడుకు పట్టుబట్టాడు. పెండ్లికి వచ్చిన వారు ఎందరు చెప్పినా వరుడు వినలేదు. దీంతో ఎమ్మెల్యే బైక్ కొనిస్తానని చెప్పారు. రూ.లక్ష చదివింపుల కింద ఇస్తున్నట్లు చెప్పి, వెంటనే వారికి డబ్బును అందజేశారు. ఓ ఆడబిడ్డ పెండ్లికి అండగా నిలిచారు. అన్నారం గ్రామానికి వెళ్లినప్పుడు ఇల్లు లేని ఓ వృద్ధురాలిని చూసి చలించి పోయారు. నెల రోజుల్లో రేకుల షెడ్డు వేయించి తన మానవత్వాన్ని చూపించారు. జనం గుండెల్లో చోటును సంపాదించుకున్నారు.

### ఆప్యాయంగా ఆర్థిక అండ

ఎమ్మెల్యేగా అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మన్ననలను పొందారు. 'తొలిపొద్దు' పేరుతో ప్రతి రోజూ ఉదయం గ్రామాల్లో తిరిగి ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ వంటి చెక్కులు లబ్ధిదారుల ఇండ్లల్లకే వెళ్లి 'అవ్వా.. నన్ను కేసీఆర్ సార్ పంపించిండు.. మీకు చెక్కులు ఇవ్వమన్నడు' అని నోరారా పిలిచి ఆడబిడ్డలకు చెక్కులు అందజేస్తారు. సొంత డబ్బులతో కొన్న చీర సారె పెట్టి వాళ్ల ఆశీర్వాదం తీసుకుంటారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేను అన్నగా భావించి చెక్కరి కుడుకలు పోయడం.. రాఖీలు కట్టి అభిమానాన్ని చాటుకుంటారు. ఈ కార్యక్రమంతో రసమయి మానకొండూర్ ప్రజలకు అత్యంత చేరువయ్యారు. అందుకే ఆయన మానకొండూర్‌లో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ దిశగా ముందుకు సాగుతున్నారు.

■ ఫన్‌టాస్టిక్

# జంబలకిడి జారుకమిటాయ్!

'ఏంటన్నా దీర్ఘంగా ఆలోచిస్తున్నావు?'

అప్పటి వరకు కునికి పాట్లు పడుతున్న చేరికల కమిటీ అధ్యక్షుడు ఆ మాటలకు లేచి చూశాడు.


'రా తమ్ముడూ... రా..! మా పార్టీ విధానాలు నచ్చి చేరడానికి వచ్చిన మీకు చేరికల కమిటీ అధ్యక్షుడిగా స్వాగతం పలుకుతున్నాను...' అంటూ ఉత్సాహంగా భుజం తట్టాడు.

'ఊరుకో అన్నా... నువ్వూ నీ జోకులు ... నేను పార్టీలో చేరడానికి రావడం ఏమిటీ? మీరు పార్టీలో చేరక ముందు నుంచే నేను పువ్వు పార్టీలో ఉన్నాను. అంతే లే అన్న... నిన్న మొన్న వచ్చిన మీలాంటి వాళ్ళు మొదటి నుంచి ఉన్న మమ్మల్ని ఏం గుర్తు పడతారు.'

'సారీ తమ్ముడూ గుర్తు పట్టలేదు. దేశంలో ఎక్కడా లేని విధంగా చేరికల కమిటీ అని పెట్టి, దానికి నన్ను అధ్యక్షుణ్ని చేశారు. అదేం ముహూర్తమో కమిటీ పెట్టక ముందు ఒకరో ఇద్దరో చోటా మోటా నాయకులు చేరే వారు. కమిటీ పెట్టాక పార్టీ నుంచి జారుకునే వారే కానీ, చేరే వారు కనిపించడం లేదు. ఎవరూ రాని షాప్‌లో కూర్చుంటే కునికి పాట్లు సహజమే కదా!'

'ఔను పార్టీలో నువ్వు మొదటి నుంచి ఉన్నావు కదా ... ఇక్కడ ఎవరూ ఎందుకు చేరడంలేదంటావ్ ?'

'అది నాకు తెలిస్తే, లీడర్ అవుతాను కానీ క్యాడర్ ఎందుకు అవుతా?'




'అదీ నిజమే ... పోనీ మన కమిటీ యాక్టివ్ గా పని చేసేందుకు ఏదైనా ఐడియా ఇవ్వు'

'ఐడియా తరువాత అన్న... కోమటి రెడ్డి రాజ గోపాల్‌రెడ్డి పార్టీకి రాజీనామా చేసి హస్తంలోకి వెళ్లారు ... మీరంతా చాలా సార్లు మాట్లాడుకున్నారు కదా? అలా వెళ్లిపోవలసిన వారిలో మీరూ ఉండాలి కదా? మీరు పోలేదేమిటీ?'

'అదేం ప్రశ్న తమ్మి ... రాజ గోపాల్ ఎందుకు పోయాడు అని అడగాలి కానీ , నేనెందుకు పోలేదు అని అడుగుతున్నావు?'

'సరే అదే ఎందుకో చెప్పండి ...?'

'కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలమాట జవదాటడు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసి కమలం తరపున పోటీ చేయ్ అని ప్రజలు ముక్త కంఠంతో చెబితే అలానే చేశాడు . ప్రజలు ఓడించారు. ఇప్పుడు బీజేపీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ నుంచి పోటీ చెయ్... అని చెబితే అలానే చేస్తున్నాడు...'

'అన్నోయ్ మీడియాకు కథలు చెప్పినట్టు నాకు చెబితే ఎలా ...'

'అన్నీ తెలిసి అడుగుతున్నావు తమ్ముడు. డిపాజిట్ పోతే తలెత్తుకొని బతకడం కష్టం. కనీసం డిపాజిట్ అయినా దక్కుతుందని వెళ్ళాడు. నన్నూ రమ్మన్నాడు. సరే మన చేరికల కమిటీ కళకళలాడే ఐడియా ఏదన్నా ఇవ్వు'

'అన్నా ఏ ప్రొడక్ట్ అయినా మార్కెట్‌లో నిలబడక పోతే పేరు మార్చి అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. టీనోపాల్ కొత్త పేరు రాణీపాల్ అని మన చిన్నప్పుడు రేడియోలో వినిపించేది. అలానే మన కమిటీ పేరు మార్చాలి'

'ఏం పేరు?'

'జారుడు కమిటీ ... పార్టీని వీడి వెళ్లే వాళ్లంతా జారుడు కమిటీకి వచ్చి పార్టీ నుంచి జారుకోవాలి అనే షరతు విధిస్తే... పార్టీ నుంచి జారుకునే వారితో మన కమిటీ కళకళలాడుతుంది.'

■ మురళి

■ సామాన్యుడి మాట



### వరి మూడింతలు.. సిరి ఆరింతలు

> తెలంగాణ అచ్చినంక ధాన్యం దిగుబడి మూడింతలు పెరిగింది. అంత పంట పండినా ప్రభుత్వం ప్రతి గింజా కొంటున్నది. గ్రామ గ్రామాన ఐకేపీ కేంద్రాలు పెట్టి ఇంత ధాన్యాన్ని కొన్న తర్వాత నేరుగా రైస్ మిల్లులకు పంపిస్తున్నది. ఆ ధాన్యంతోని మా గోదాంలు నిండుతున్నయి. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ చేస్తున్నందుకు మాకు ధాన్యం నిల్వ, మిల్లింగ్ ఛార్జీలూ వస్తున్నయ్.

- మోరపెల్లి తిరుపతిరెడ్డి, రైస్‌మిల్లర్, సుల్తానాబాద్